తెదేపా నాయకుల విసృత ప్రచారం

విశాలాంధ్ర - కవిటి : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బెందాళం అశోక్ తరపున ఆయన సతీమణి నీలోత్పల తోపాటు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు దూగానపుట్టుగ గ్రామంలో విసృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలత్పల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిత్తుగా వైసీపీని ఓడించాలి : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర - పలాస : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. ప్రజా గళంలో భాగంగా పలాస ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన తెలుగుదేశం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల పురిటి గడ్డ అయినా పలాస ప్రాంతం అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. ఎన్నోసార్లు పలాస వచ్చిన ఇటువంటి ప్రజల ఆదరణ చూడ లేదన్నారు. స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న వారసురాలు గౌతు శిరీష ఉమ్మడి అభ్యర్థిగా, జిల్లా ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు పోటీ చేస్తున్నారని వారిని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. తిత్లి తుఫాన్ సమయంలో ఈ ప్రాంతంలో 14 రోజులు ఉండి కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకున్నానని గుర్తు చేశారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తితిలి సమయంలో ముఖం చాటేసారని ఎద్దేవా చేశారు. తితిలి సమయంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో బస్సులో ఉండి పరిపాలన సాగించానని ప్రజల అవసరాలు తీర్చాకే తాను ఈ ప్రాంతం నుండి కదిలేనని అన్నారు. కిడ్నీ బాధితులకు మొట్టమొదటి పెన్షన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశంకి దక్కుతుందన్నారు. పలాసలో డయాలసిస్ కేంద్రం తెలుగు దేశం పాలనలోనే ఏర్పాటు చేశానని స్పష్టం చేశారు. యువత మేలుకోవాలని రాష్ట్రంలో ఏ బహిరంగ సభలో పాల్గొన్న యువత ఎక్కువగా కనిపిస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర యువతలో కష్టపడే తత్వం ఉందని, వారి భవిష్యత్తు తెలుగు దేశం పాలనతో ముడిపడి ఉందన్నారు. నిరుద్యోగ యువత డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని తెలుగుదేశం పాలనలోనే 70 శాతం ఉపాధ్యాయులను భర్తీ చేసామని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ తొలి సంతకం చేస్తానని ప్రకటించారు. వైసీపీ పాలలో ఉద్యోగాలకు కరువు ఏర్పడిందని, ఐదు లక్షల మంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు డిఎ లేవని, ఉద్యోగస్తులకు బాధ్యత తనదని అన్నారు. రాష్ట్రంలో 24 శాతం మంది నిరుద్యోగులు ఉన్నారని జాబు రావాలంటే బాబు రావాలని అన్నారు. తాను అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని, జగన్మోహన్ రెడ్డి వస్తే గంజాయి వస్తుందన్నారు. ఉద్యోగాలు కావాలా గంజాయి కావాలా అని ప్రశ్నించారు. విశాఖ బీచ్ రోడ్ నుండి భీమిలి బీచ్ రోడ్డు వరకు పరిశ్రమల ఏర్పాటు ప్రోత్సహిస్తే ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఆప్సోర్ రిజర్వాయర్ పూర్తిచేస్తే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జనాభా లెక్కలు తీస్తామని , బీసీ జనాభా కూడా లెక్కిస్తామని అన్నారు. యువతలో శక్తి ఉందని వారికి కొంచెం చేయూతనిస్తే ఎంతో అభివృద్ధి చెందుతారని అన్నారు. వైసిపి పాలనలో ఉత్తరాంధ్రలో భూములు కబ్జా చేశారని ఆరోపించారు. 14 సంవత్సరాల ముఖ్య మంత్రిగా, 22 సంవత్సరాలు పార్టీ అధినేతగా రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తనను అక్రమంగా అరెస్టు చేశారని 501 రోజులు జైల్లో పెట్టారన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు తన అభిమానులు ఎంతోమంది మృతి చెందారని ఆయా కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. 14 ఏళ్ల ముఖ్య మంత్రిగా పనిచేశానని ముఖ్యమంత్రి పదవి తనకు కొత్త కాదన్నారు. జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీలు కలిసింది తమ కోసం కాదని రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమంకే ఒకటయ్యమన్నారు. పలాస జీడీ గింజలకు గిట్టుబాటు ధర లేదని, తెలుగుదేశం అధికారంలోకి వస్తే గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుంటామన్నారు. ఇల్లు లేనిది పేదలకు ఇల్లు కట్టించే బాధ్యత తనద న్నారు. ఇల్లు లేని వారికి రెండు సెంట్లు స్థలము కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్నారు. టిట్కో ఇల్లు తెలుగు దేశం కాలంలో నిర్మించామని వాటికి వైసీపీ రంగులు వేశారన్నారు. రాష్ట్రంలో మందు ఏరులై పారుతుందని తెలుగుదేశం పాలనలో బుడ్డి 60 రూపాయలు ఉంటే వైసీపీ పాలనలో 200 రూపాయలు ఉందని అన్నారు. పేద ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం మోపారని దీన్ని ప్రజలు గమనించాలన్నారు. పెట్రోల్ డీజిల్ దారాలు విపరీతంగా పెంచి ప్రజలకు బాదుడే బాదుడని ఎద్దేవా చేశారు. ప్రజల నిత్యవసర వస్తువుల ధరలను వైసిపి ప్రభుత్వం నియంత్రించలేక

పోయిందని అన్నారు. చెత్త మీద పన్ను, వృత్తి పన్ను, రిజిస్ట్రేషన్ ల చార్జీలు పెంచిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. ఒక్కొక్క కుటుంబం మీద 10 లక్షల రూపాయలు అప్పు జగన్మోహన్ రెడ్డి భారం మోపాడని అన్నారు. తెలుగుదేశం కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రతి నెల మొదటి తేదీకే 4000 రూపాయలు పింఛన్ దారులకు అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజలను హింసించి ఆనందించేవాడు సైకో ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. సంపద సృష్టించాలి ఆదాయం పంచాలి వాటిని పేదలకు పంచాలని అన్నారు. అమరావతి ప్రాంతంలో రాజధాని ఏర్పాటుకు 56వేల ఎకరాలు సేకరిస్తే రాజధాని నిర్మించకుండా అన్ని వ్యవస్థలను జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని, ఇలాంటి ముఖ్యమంత్రిని వైసీపీ పార్టీని ప్రజలు ఓడించాలన్నారు. పలాస ప్రాంతంలో ఒక నాయకుడు కబ్జాలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో కేంద్రం మేనిఫెస్టో, రాష్ట్రం మేనిఫెస్టో అమలు చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ప్రజల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని, ఐదేళ్లలో 5000 కోట్లు ఖర్చు పెడతామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే పలాసలో జరిగిన భూకబ్జాలన్నీ తిరగ దోస్తామని స్పష్టం చేశారు. పలాసలో సూది కొండ,నెమలి కొండ, నల్ల బొడ్డులూరు కొండ మాయమైపోయిందన్నారు. శ్రీకాకుళంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కిడ్నీ సమస్యపై శాశ్విత పరిష్కార మార్గం అన్వేషిస్తామన్నారు. సమావేశంలో జిల్లా ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు, పలాస ఉమ్మడి అభ్యర్థి గౌడ్ శిరీషాలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, పాతపట్నం టిడిపి అభ్యర్థి మామిడి గోవిందరావు, శ్రీకాకుళం టిడిపి అభ్యర్థి గొండు శంకర్రావు, బెందాలం అశోక్, బగ్గు రమణమూర్తి, వజ్జా బాబురావు, విటల్, కామేష్ యాదవ్, పాల్గొన్నారు.

90 వేల రూపాయలు సీజ్ చేసిన ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ పోలీసులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన గుడ్ల ప్రసాదరావు బిల్లుల్లేని 90 వేల రూపాయలు నగదును తీసుకు వెళ్తుండడంతో, ఎన్నికల విభాగం ఫ్లయిగ్ స్క్వాడ్ ఏఎస్ఐ మెట్ట విజయ్ కుమార్ బృందం సోమవారం సాయంత్రం సీజ్ చేసినట్లు తెలిపారు. పాలతలగాం వైపు నుంచి బోరుభద్ర వస్తున్న సమయంలో, ఎన్నికల నిబంధనలో భాగంగా వాహనాల తనికి జరుపుతున్న సమయంలో, 90 వేల రూపాయలు నగదును పట్టుకుని సీజ్ చసామని ఆయన తెలిపారు. ఈ నగదుకు సంబంధించిన రసీదులు బిల్లులు అడిగామని ఎటువంటి రసీదులు చూపించలేదని ప్రసాద్ తెలిపారని ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు సమాచారం అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఏఆర్ఎస్ఐ జనార్ధన, రావాడ ఆదినారాయణ, కానిస్టేబుల్ మధు ఉన్నారు.

ఆదివాసీల హక్కుల సాధనకై పార్లమెంట్‌కు పోటీ

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఆదివాసి హక్కుల సాధనకై శ్రీకాకుళం పార్లమెంట్ బరిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఆదివాసి హక్కుల సాధనే లక్ష్యంగా గత 15 సంవత్సరములుగా పనిచేస్తున్నానని, శ్రీకాకుళం జిల్లాలో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై 1/70చట్టం కోసం ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల కోసం అన్యాయానికి అణిచివేతకు గురికాబడుతున్న ఆదివాసి హక్కుల రక్షణ కొరకు తాను పోరాడుతున్నానని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ క్రింది డిమాండ్స్ సాధన కొరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ తరఫున శ్రీకాకుళం పార్లమెంటుకు పోటీ చేస్తున్నట్లు వివరించారు. జిల్లాల విభజనలో శ్రీకాకుళం జిల్లా ఆదివాసులు ఐటీడీఏ కోల్పోయామని, శాసనసభ స్థానాన్ని కోల్పోయామని, దశాబ్ద కాలం నుండి దొంగ ఎస్టీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న శ్రీకాకుళం జిల్లాలో సుమారుగా రెండు వేలకు పైగా నకిలీ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప నకిలీలపై ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని, ఈ రెండు వేల ఉద్యోగాలు చేస్తున్న వారిపై ప్రత్యేక కమిషన్ వేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో బెంతు ఒరియాలు లేరని అనేకమైన కమిటీలు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించినప్పటికీ శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు వారికి కొమ్ము కాస్తున్నారని, జిల్లాలో ఉన్నటువంటి వడ్డీ కులస్తులకు బీసీఏ గా గుర్తించాలని, దిలీప్ సింగ్ బురియ కమిషన్ నివేదిక ఆధారంగా ఆదివాసి గ్రామాలను ఐదువ షెడ్యూల్లో చేర్చాలని కోరారు.

ఇండియా ఫోరంను గెలిపించుకోవాలి

18న నామినేషన్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలి

కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం అసెంబ్లీ అభ్యర్థి పైడి నాగభూషణం

విశాలాంధ్ర - అరసవల్లి : బిజెపి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అందిస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందని, కావున ఇండియా పోరాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీకాకుళం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పైడి నాగభూషణం తెలిపారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన భవన్లో సోమవారం ఆయన వామపక్ష పార్టీల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు బిజెపికి భయపడి వారికి కొమ్ముకొస్తున్నాయని తెలిపారు. తెలుగుదేశం, జనసేన పార్టీలో రాష్ట్రాన్ని అన్యాయం చేసిన బిజెపితో జతకట్టడం ఘోరమైన తప్పిదమని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా మోసం చేసిన బిజెపి పల్లకి మోయాలని తెలుగుదేశం జనసేన పార్టీలో చూడడం రాష్ట్రానికి ద్రోహం చేయడమేనని పేర్కొన్నారు. ఈనెల 18న కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేయనున్నానని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వామ పక్ష పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. తనను గెలిపిస్తే జిల్లాలో డ్రైనేజీ సమస్యలతో పాటు, అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు డి గోవింద్, చాపర వెంకటరమణ, టి తిరుపతిరావు, ఎం. యుగంధర్, చిక్కాల గోవిందరావు, కోనారి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా జరుగుతున్న ప్రచారం

విశాలాంధ్ర - రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్, నడుకుదుటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) సతీ మణి, రజనీ ఎన్ఈఆర్ సోమవారం సాయంత్రం ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం, జే.ఆర్. పురం గ్రామం వెంకటేశ్వర కాలనీలో గడప గడపకి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన, బిజెపి నాయకులు డీజీఎం శ్రీనివాసరావు, కిషోర్‌లు వున్నారు.

ఒక్క రోజు గౌరవ వేతనం నగదు చెక్కు అందజేత

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సహచర హెూమ్ గార్డులు స్వతహాగా ఒక్క రోజు గౌరవ వేతనం నగదు చెక్కును రిటైర్డు హెూంగార్డుకు జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక సోమవారం తన చాంబర్‌లో అందజేశారు. శ్రీకాకుళం జిల్లా హెూమ్ గార్డు యూనిట్ నందు విధులు నిర్వర్తించి గత నెలలో ఉద్యోగ విరమణ పొందిన హెూమ్ గార్డు ఆరిక సూకయ్య కు జిల్లాలో గల సహచర హెూమ్ గార్డు ఉద్యోగస్తులు అందరూ కలిసి ఒక్కరోజు గౌరవ వేతనాన్ని విరాళంగా సేకరించిన సుమారు రూ.4.21లక్షలు నగదు చెక్కును సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఇచ్చిన నగదును భవిష్యత్తు, కుటుంబ అవసరాలు మేరకు ఉపయోగించుకోవాలని, ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కె.నర్సింగరావు హెూమ్ గార్డుల ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ రాజు ఉన్నారు.

ఎంజీఆర్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : నియోజకవర్గం, హిరమండలం మండలం ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు మాష్టర్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు సమక్షంలో వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలోకి హిరమండలం మండల ప్రజా ప్రతినిధులు, పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు ప్రజా ప్రతినిధులను తెలుగుదేశం ఖండువాలు వేసి సాధరంగా సోమవారం పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరినందుకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యంగా తూలుగు తిరుపతిరావు మాస్టారు రాకతో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలం రెట్టింపు అవుతుందని మామిడి గోవిందరావు కొనియాడారు అలాగే స్థానికేతర నాయకుల నిరంకుశ పాలనకు విసుగుచెంది వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలోకిచేరాల్సి వచ్చిందని అదేవిధంగా స్థానికుడు,సేవా భావం కలిగిన యువకుడిగా మంచి ఉన్న మామిడి గోవిందరావు నాయకత్వం పై నమ్మకంతోనే తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నామని, తకూటమి అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని తూలుగు తిరుపతిరావు మాస్టారు అలాగే పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులందరూ ప్రమాణం చేశారు పార్టీలోకి చేరిన వారిలో హిరమండలం ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి మాస్టారు,వైస్ ఎంపీపీ సవర వైకుంఠరావు,పెద్ద గూడ ఎంపిటిసి సవర శ్రీదేవి,హిర మండలం 2 ఎంపిటిసి తట్ల శంకర్,అవలింగి ఎంపిటిసి కరణం ప్రియాంక, హిరమండలం మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు సుంకర కోటేశ్వరరావు,అ క్కరాపల్లి సర్పంచ్ మల్లిపురం రామారావు,పింద్రువాడ సర్పంచ్ మండ చిన్నమ్మి,మర్రిగూడ సర్పంచ్ ఉయ్యక సురేష్,రుగడ సర్పంచ్ కోర్రాయి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

'కరగాం' పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : కరగాం పంచాయితీలో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి వున్నామని, పంచాయితీలో నారాయణవలస, నర్సింగ పల్లి, అంపలాం గ్రామాలకు బి.టి, సిసి రహదారులు వైసిపి ప్రభుత్వ హాయంలో వేశామని సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన పంచాయితీలోని నారాయణ వలస, నర్సింగపల్లి, పెద్దకరగాం, చిన్నకరగాం, అంపలాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందచేస్తున్న సిఎం, జగన్మోహన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన భాధ్యత మన అందరిపైన వుందని అన్నారు. మే నెల 13వ తేదీన జరిగే శాశనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను, శ్రీకాకుళం పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌కు రెండు ఓట్లు, ఫ్యాన్ గుర్తుపై వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కృష్ణదాస్ కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు, ధర్మాన రామ్‌దాస్, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, నియోజకవర్గ యువ నాయకులు, ధర్మాన రామలింగంనాయుడు, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఎసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, వైసిపి నాయకులు, చింతు రామారావు, తంగుడు జోగారావు, కెసిహెచ్‌బి.గుప్తా, చీపురు కృష్ణమూర్తి, ముద్దాడ బైరాగినాయుడు, రాజాపు అప్పన్న, బగ్గు రమణయ్య, సురంగి నర్సింగరావు, లుకలాపు రవికుమార్, పాగోటి గోవిందరావు, రావాడ రామారావు, నక్క గోవిందరావు వున్నారు.

ప్రతీ పల్లెలో అభివృద్ధికి పాటుపడదాం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయంలో ప్రతీ పల్లె, గ్రామం అభివృద్ధి కి పాటు పడ్డామని రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు .ఎన్నికలో ప్రచారంలో భాగంగా సోమవారం కొండవూరు, తెరపల్లి, రెయ్యిపాడు,పల్లివూరు,పూడి జగన్నాథపురం, హుకుంపేట గ్రామపంచాయతీల పరిధిలో ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి ఎంఎల్ఏ అభర్దిగా పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ను గెలిపించాలని కోరారు.గత అరవై ఏళ్ళ లో టీడీపీ నాయకులు చేయలేని అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో అరవై నేలల్లో చేసి చూపించామని తెలిపారు. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుతవనిదని అన్నారు.జగన్ మోహన్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వడం వలన విద్య, వైద్యం తోపాటు అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు, ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదేకుమార్,క్లస్టర్ ఇంచార్జీ మద్దిల హరినరాయన, సర్పంచ్‌లు కొల్లి భాస్కరరావు,బచ్చలి ధర్మారావు, మామిడి భాస్కర్‌రావు, దువ్వాడ మదుకేశ్వర రావు, మరడ భాస్కర్ రెడ్డి, దున్న బాలరాజు, ఇప్పిలి అప్పన్న, కర్ని శ్రీను, కర్ని దిల్లేశ్వర రావు, అట్టడ గోపి, గూడ ఈశ్వర్ రావు, పిట్ట గీతరాణి, సునీల్, మద్దిల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సనపల

విశాలాంధ్ర - ఆమదాలవలస : కాంగ్రెస్ పాలనతోనే దేశంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి సనపల అన్నాజీ రావు అన్నారు. సోమవారం ఆమదాలవలస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సనపల అన్నాజీరావు ప్రచారంలో భాగంగా కొర్లకోట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహిస్తున్న గ్రామస్తులను కలిసి వాళ్లకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు.ఇప్పుడు ఉన్న ఉపాధి హామీ కూలిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 రూపాయలు చేస్తుందని హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పేదలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు మరియు ప్రతి ఇంటికి 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పేదలకు మేలు చేసే పథకాలను ప్రవేశ పెడుతుందని గుర్తు వివరించారు. ఇవన్నీ అమలు అవ్వాలి అంటే మీ అందరూ కలిపి మే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు అందించాలని కోరారు. రాష్ట్రంలో కేంద్రంలో గెలిపించి మరల ఆనాటి స్వర్ణ యుగాన్ని ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుం దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే మత్స్యకారులకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవీ కాలంలో మత్యకారులకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందించారని మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సూరాడ ధనరాజు, మండల మాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, అన్నారు సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో మత్యకారులకు వలలు, తెప్పలు, బోట్లు వంటివి మంజూరు చేయలేదని వారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సబ్సిడీతో కూడిన అనేక రుణాలు షోర్ షెల్టర్లు నిర్మాణము చేపట్టి, తెప్పలు, వలలు, బోట్లు, డీజిల్ వంటి ఎన్నో పథకాలు ఇచ్చి మత్యకారులకు జీవన భృతి కల్పించాలని వారు అన్నారు. వారితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సూరాడ రాయుడు, వారాది చంటి, ఎంపల జోగారావు, చొక్కరి నరసింహులు, కొవిరి కోటేశ్వరరావు, మోస శ్రీరాములు తోపాటు పలువురు తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - పొందూరు : మండల కేంద్రం పొందూరు మేజర్ పంచాయతీ పరిధి ఖాదీ కార్మికుల వాడల్లో జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వందలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు మండుటెండలు సైతం లెక్కచేయకుండా పచ్చజెండాలు చేత పట్టి సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. పేదల రాజ్యం కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, రాష్ట్రంలో నిరుపేదల నిర్మూలన ధ్యేయంగా పనిచేసేందుకు తెలుగుదేశం నిర్ణయాన్ని ప్రజలందరూ బలపరిచి అటు పార్లమెంటరీ ఇటు అసెంబ్లీ కీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వేడుకున్నారు. మండుటెండలకు సహితం లెక్కచేయకుండా ప్రచారంలో పాల్గొన్న కూన రవి కుమార్ తో కూడిన తెలుగుదేశం మండల నేతలకు మంగళహారతులతో స్వాగతం పలికారు. నుదుట విజయతలకు దుద్ది ఘనంగా ఆహ్వానించారు. ఈ ప్రచారంలో భాగంగా పొందూరు మేజర్ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ మలిపెద్ది పార్వతి ఆమె భర్త మలిపెద్ది శ్రీ రంగనాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకుడుచిన్నా లు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీఆముదాలవలస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ దేశం కండవాలను వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగనాయకులు, మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు,జిల్లా తెలుగు యువతసంయుక్త కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బారాన శేషగిరి నాయుడు, పొందూరు మేజర్ పంచాయతీమాజీ సర్పంచ్అనకాపల్లి విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ పుంద్రు లక్ష్మి, అనకాపల్లి అప్పలస్వామి,ఎంపీటీసీలుబడాన హారిక, అనకాపల్లి వాణి, కింజరాపురమణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోసం వెళ్ళి విగతజీవుడయ్యాడు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సగంలోనే చదువు ఆపేసి కుటుంభ పోషణకు విదేశాలకు వెళ్ళి ఉద్యోగం చేసుకుని స్థిరపడాలనుకున్న యువకుని ఆకస్మిక మరణవార్త ఆ కుటుంభాన్ని కలచివేసింది. మండలంలో కేదారిపురంకు చెందిన నీలాపు కామ రాజు, తరిణమ్మల రెండవ కుమారుడు నీలాపు గణేష్ దుబాయిలో ఉద్యోగానికి మధ్యవర్తి ద్వారా వెళ్ళడానికి గత నెల 16న ముంబాయికి పయనమైయ్యాడు. విదేశాలకు వెళ్ళేందుకు వీసా రాకపోవడంతో అప్పటి నుండి ముంబాయికి దగ్గర్లోని ఎగత్‌పూర్‌లో ఉంటున్నాడు. కాగా ఆదివారం రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడినట్లు ముంబాయ్ జీ.ఆర్.పి నుండి కుటుంభీకులకు వర్తమానం అందింది. దాంతో తల్లిదండ్రులు, డిల్లీలో సేఫ్టీ ఇంజనీర్‌గా పని చేస్తున్న మృతుని అన్న దుర్యోధనలు ముంబాయ్ పయనమయ్యారు.

పేదరికం లేని రాజ్యస్థాపనే జగనన్న ధ్యేయం : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో పేదరికం లేని రాజ్య స్థాపన చేసేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేయాలని ఆమదాల వలస నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. పొందూరు మండలం లైదాం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్ళి ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఐదేళ్ల లో ప్రజలకు చేకూరిన సంక్షేమాన్ని గుర్తు పెట్టుకొని రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తు కే ఓటు వేసి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజరితో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా అభివృద్ధి, సం క్షేమాన్ని అందజేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. దేశం లో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనన్నారు. పేదలకు, పెత్తం దారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో పేదలకు మేలు చేసిన జగనన్న ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కూటమిగా వస్తున్న తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే జన్మభూమి కమిటీలకు ఓటు వేసినట్లేనని అన్నారు. పరిపాలనలో చంద్రబాబు నాయుడు కన్నా జగన్మోహన్ రెడ్డి ఎంతో మిన్నగా నిలిచారని, రాష్ట్ర ప్రగతి కోసం వైకాపా ను మరలా గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, ఎ.ఎం.సి చైర్మెన్ బాడాన సునీల్, రాష్ట్ర వైసీపీ వాణిద్య విభాగ్ ప్రధాన కార్యదర్శి బండారు జై ప్రతాఫ్ కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు గుడ్ల మోహన్, వైసిపి నాయకులు జమ్మి నాయుడు, పొందూరు సర్పంచ్ రే గిడి లక్ష్మీ, బొడ్డేపల్లి జనార్ధన, కూన రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావివ్వరాదు

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నప్పుడే ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలసి ఆయన మాట్లాడారు. మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశాన్ని త్వరగా అవగాహన చేసుకోవాలని, నియోజకవర్గ స్థాయిలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేటప్పుడు వారి సందేహాలను నివృత్తి చేయాలని, అందుకు ముందుగా తాము (ఏఎల్ఎంటీలు) తీసుకుంటున్న శిక్షణలోని ప్రతి అంశంపై పట్టు సాధించాలన్నారు. ఎన్నికల సిబ్బంది ఎంత అవగాహనతో పని చేస్తే ఎన్నికలు అంత బాగా జరుగుతాయన్నారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలను.. ప్రీ పోల్, పోలింగ్ దాని తర్వాత చేయాల్సిన పనులను విడమర్చి చెప్పాలని, నిబంధనలను సంపూర్ణంగా వివరించాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి, చేయకూడనివి స్పష్టంగా వివరించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం

అందజేసిన పిపిటి-హాండ్ బుక్ పూర్తిగా చదివి అర్థం చేసుకుని, ఈవీఎం మిషన్లలో బాలెట్ యూనిట్, వివి ప్యాడ్, కంట్రోల్ యూనిట్ అనుసంధాన ప్రక్రియ, పోలింగ్ డే రోజు మాక్ పోల్ ప్రక్రియ, ముఖ్యంగా పలు పత్రాలు నింపే విధానం గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. చాలా మంది అధికారులు ఇది వరకు ఎన్నో ఎలక్షన్ విధులు చేశాం అనే నిర్లక్ష్యం చూపవద్దని, ప్రతి సారి ఈసీఐ కొత్త కొత్త మార్గదర్శకాలు రూపొందిస్తున్నదని వివరించారు. ఎలాంటి సందేహాలు ఎదురైనా నోట్ చేసుకుని పై అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈనెల 20న మరోసారి శిక్షణ ఇస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు బి.శాంతి శ్రీ, ఎం. కిరణ్ కుమార్, శేష గిరి, కే.కిరణ్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుంచి దాదాపు 100 మంది వరకూ మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు.

మీలో ఒక్కడిగా ఉంటూ సేవ చేసుకుంటా...

- ఎన్డీఏ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: టీడీపీ నాయకత్వాన్ని బలపరిచి ఒక్క అవకాశం కల్పించండి మీలో ఒకడిగా ఉంటూ సేవ చేసుకుంటానని పాతపట్నం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాతపట్నం మండలం లోని తన సొంత గ్రామాలైన తామర, తీమర, సీది, పాసిగంగుపేట గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సొంత గ్రామాల్లో ప్రజలు మామిడి గోవింద రావుకి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భం గా ఎంజీఆర్ మాట్లాడుతూ ఇప్పుడున్న నాయకుల పాలన వలన చాలా నష్టపోయామని మీలో ఒకడినైన నన్ను గెలిపిస్తే ఎల్లవేళలా మీ అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని ప్రజలకు విన్నవించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల రవీంద్రరావు, కాళ్ళ కృష్ణ, కాగితాపల్లి వెంకటరావు, పద్దాన డిల్లీశ్వర రావు, రాడ రామారావు, జనసేన నాయకులు మిత్తన ప్రసాద్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-రణస్థలం: 2వ రోజు ఫైర్ సర్వీస్ వీక్ లో భాగం గా శ్రీ రామాంజనేయ థియేటర్ వద్ద అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇందులో భాగం గా ప్రజలకు కరపత్రాలు పంచి, థియేటర్లు, ఫంక్షనల్ హాల్స్, హాస్పిటల్స్ మరియు గృహముల యందు సంభవించే అగ్ని ప్రమాదాల గురించి వివరించి వాటి గురించి తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో రణస్థలం అగ్నిమాపక కేంద్రం అధికారి పైలా అశోక్ తదితరులు ఉన్నారు.

యాభై లీటర్ల నాటుసారా స్వాధీనం : సీఐ సాయి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: యాభై లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకున్నట్లు పాతపట్నం సీఐ నల్లి సాయి తెలిపారు. జరగనున్న ఎన్నికల దృశ్య ఆదివారం నాడు కేంద్ర బలగాలతో స్థానిక పాతపట్నం సీఐ నల్లి సాయి మండలంలోని జాడుపల్లి పంచాయతీ పరిధిలో గల గొల్లబంజీరు గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అందులో భాగంగా సుమారు యాభై లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్థానిక ఎస్ఐ టీ రాజేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో 'కృష్ణదాస్' కోడళ్ళు

విశాలాంధ్ర -నరసన్నపేట: పట్టణంలో నిర్వహిస్తున్న దాసన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ కోడళ్ళు, ధర్మాన శ్రావణి, గ్రీష్మ పాల్గొన్నారు. స్థానిక జగన్నాథపురం వీధిలో పట్టణ వైసిపి మహిళలు వెంట రాగా ఇంటింటికీ వెళ్ళి రానున్న శాశనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మాన కృష్ణదాస్‌ను, శ్రీకాకుళం ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బుర్లి శంకరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, సుడా ఛైర్మన్, కోరాడ ఆశాలత, పొందరి కార్పొరేషన్ ఛైర్మన్, రాజాపు హైమావతి, వైసిపి నాయకులు, కె.సిహెచ్.బి.గుప్తా, చింతు రామారావు, పాగోటి రాజారావు, చీపురు కృష్ణమూర్తి, రాజాపు అప్పన్న, సవర శైలజ, మరువాడ సుధారాణి, పొట్నూరు కృష్ణప్రసాద్, దండి జయప్రకాష్, పొట్నూరు సాయిప్రసాద్, రఘుపాత్రుని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలగవలస సచివాలయం గ్రామ వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర -నరసన్నపేట: మండలంలో తెలగవలస సచివాలయం పరిధిలో వున్న 11మంది గ్రామ వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. గ్రామాల్లో పేద కుటుంబాలకు నిస్వార్థంగా సేవలందిస్తున్నా, మాపై ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయంగా విమర్శలు చేస్తున్న కారణంగా తమ పదవులక రాజీనామా చేశామని వాలంటీర్లు, కొంకి లత, బుంగ ఉమ, సోమరాజు సీత, బమ్మిడి వసంత, మామిడి కృష్ణవేణి, దవిలి భారతి, లొట్ల ఝాన్సీరాణి, బద్దు జనార్ధనరావు, పుట్టా కాళికృష్ణ, కురుమోర ఉమావతి, గొనప రవిబాబు పాల్గొన్నారు.

నన్ను ఆశీర్వదించి ఆదరించండి

జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వరరావు

విశాలాంధ్ర -సంతబొమ్మాళి: మీ చల్లని చూపులుతో ఆశీర్వదించి, ఆదరించి టార్చిలైటు గుర్తు పై ఓటు వేసి, నన్ను గెలిపించండి. జై భారత్ జాతీయ పార్టీ టెక్కలి నియోజకవర్గం నుండి పోటీ చేయబోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లె పరమేశ్వరరావు అన్నారు. సోమవారము సంతబొమ్మాళి. మలగాం పంచాయతీలో కల గ్రామములలో ఎన్నికల ప్రచారము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జై భారత్ జాతీయ పార్టీ నేత జేడీ లక్ష్మీనారాయణ ఐపీఎస్ పేదలు, నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగులు అన్నీ వర్గాలకు చెందిన సామాజిక ప్రజలకూ వివిధ రకాలు పథకాలు ఇచ్చి, న్యాయం చేస్తారని అన్నారు. మేము అందరం ప్రజలు కోసం ఎప్పుడు పని చేస్తామని తెలిపారు. ఇంటింటికీ తిరిగి జై భారత్ జాతీయ పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. అభ్యర్థి పరమేశ్వరరావు తో జై భారత్ నేషనల్ పార్టీ యువకులు, అభిమానుల, ప్రజలు ఉన్నారు.

మార్కెట్ మా హయాంలోనే అభివృద్ధి

- ఎంపీ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి

- మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి

విశాలాంధ్ర -అరసవల్లి: శ్రీకాకుళం పొట్టి శ్రీరాములు మార్కెట్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసింది వైసీపీ ప్రభుత్వమేనని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి అన్నారు. నగరంలోని టౌన్‌హాల్‌లో ఉన్న వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల పొట్టి శ్రీరాములు మార్కెట్‌లో పర్యటించిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు తమ హయాంలోనే మార్కెట్ అభివృద్ధి జరిగిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐడీఎస్ ఎంటీ స్కీమ్ నిధులతో మార్కెట్ ను అభివద్ధి చేశామన్నారు. అయితే ఆ సమయంలో నిధులు చాలక పోవడంతో ధర్మాన సహకారంతో నిధులు ప్రభుత్వం నుంచి తెప్పించుకుని మార్కెట్‌ను అభివద్ధి చేశామని వివరించారు. గత టీడీపీ హయాంలో మున్సిపల్ మంత్రిగా ఉన్న నారాయణను మార్కెట్‌లో పర్యటింప జేసి అభివృద్ధి చేస్తామని చెప్పి కాలయాపన చేశారని చెప్పారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి ధర్మాన ప్రసాదరావు నేల దుకాణదారులు, కిరాణా వర్తకులతో మాట్లాడి వారికి అవసరమైన మేరకు సీసీ రోడ్లు, దుకాణాలు నిర్మించి అందజేసి అన్నారు. మార్కెట్ అభివద్ధిలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు పాత్ర లేదని అన్నారు. నియోజకవర్గంపై పూర్తి అవగాహన లేని వ్యక్తిని అసెంబ్లీకి పంపించి దాని ద్వారా తాను గెలవాలని, అతని గెలిపించాలన్న మీ ఆలోచన సరికాదని అన్నారు. ఏ రోజైనా ఎంపీ మార్కెట్‌కు వచ్చిన సందర్భమే లేదనని అన్నారు. ఏదైనా తెలుసుకొని మాట్లాడాలి.. లేదంటే అడిగి తెలుసుకోవాలి తప్ప అవగాహన లేని మాటలు ఎందుకని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధి ప్రధాత ధర్మాన ప్రసాదరావు అని చెప్పారు. జిల్లాలో అంబేద్కర్ యూనివర్శిటీ, రిమ్స్ ఆసుపత్రి, 80 ఫీట్ రోడ్డు, నాలుగు వంతెనలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ధర్మాన ప్రసాదరావుకే దక్కుతుందని చెప్పారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు గత ఎన్నికల సమయంలో కన్పించారు... మరలా ఇప్పుడే కన్పిస్తున్నారు ఇంతకాలం ఏమయ్యారని ఆమె ప్రశ్నించారు. జిల్లా ఎంపీగా ఉన్న రామ్మోహన్‌నాయుడు చేసిన ఒక్క మంచి పనైనా చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. నగరంలోని ఏ మూల చూసినా ధర్మాన అభివద్ధి కన్పిస్తుందని ఆమె తెలిపారు. సీఎం జగన్‌మోహనరెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని దీనిని చూసి ఓర్వలేకే టీడీపీ నాయకులు దాడులకు దిగుతున్నారని ఆమె చెప్పారు. వైసీపీ గెలుపు ఖాయం కావడంతో ఓటమి భయంతో ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. త్వరలోనే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్‌పర్సన్ చల్లా అలివేలు మంగ, మాజీ కౌన్సిలర్లు ఎంఎ రఫీ, పండరీనాథ్, ధర్మాన రఘునాధమూర్తి, సుంకరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేయని పనికి 'మస్తరు'

- వేతనం హెల్త్ అసిస్టెంట్ జేబులోకి..!

- స్వీపర్లు కష్టంలో చిలకొట్టుడు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పురపాలకు సంఘ పరిధిలో శానిటేషన్ విభాగం అధికారి తన చేతివాటాన్ని ప్రద ర్శించి స్వీపర్ల కష్టంలో చిలక్కొట్టుడుకు అల వాటు పడ్డారు. ఔట్సోర్సింగ్ సూపర్వైజర్ సాయంతో స్వీపర్ల వద్ద నుంచి నెల నెల కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే పర్మినెంట్ స్వీపర్ల వద్ద కూడా ఫిక్స్ మొత్తాలను వసూ ళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మున్సిపల్ కార్యాలయంలో 15 ఏళ్లుగా స్వీపర్గా పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగి వేత నంలోనూ కమీషన్ కోరడం వెలుగులోకి వచ్చింది. పురపాలక సంఘ పరిధిలో 70 మంది ఔట్సోర్సింగ్ స్వీపర్లు, ఇద్దరు ఎల్ జి ఎస్ ఉద్యోగులు, ఆరుగురు పెర్మనెంట్ ఉద్యో గులు ఉన్నారు. వీరికి పండగ పున్నాగ గాని అదే ఇతర సందర్భాల్లో కానీ ప్రత్యేక సెల వులు ఉండవు. శానిటేషన్ విభాగంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కానీ, హెల్త్ అసిస్టెంట్ గాని వీరి మస్తరు నమోదు చేయవలసి ఉంటుంది. ఈ క్రమంలోనే వారి అనుమతి లేని సెలవులు ఆధారం చేసుకుని చేయని పనికి మస్తరు వేసేందుకు కొంత మొత్తాలను నెలనెలా డిమాండ్ చేస్తుంటారు. అందులో భాగంగానే మున్సిపల్ కార్యాలయం వర్కర్ కు కూడా ఇటీవల నెలకు 5000 డిమాండ్ చేయడంతో ఆమె అల్లుడు ఒకేసారి ఎంత మొత్తమా అని కార్యాలయానికి వెళ్లి ప్రశ్నిం చారు. ఆ మరుసటి రోజు హెల్త్ అసిస్టెంట్ కార్యాలయానికి ఉదయాన్నే చేరుకొని ఆమె ను పనిలోకి రావద్దని నెలరోజులపాటు నీకు ఆబ్సెంట్ వేస్తున్నానని మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఏమీ చేయలేని స్థితిలో కమి షనర్ను కలిసేందుకు రెండు రోజులుగా ప్రయ త్నిస్తున్నప్పటికీ ఆమెకు వీలుపడలేదు. సోమవారం మున్సిపల్ ఏఈ కి తన గోడు వినిపించు కున్నారు. కమిషనర్ వచ్చాక మాట్లాడదామని అంతవరకు తన విధులు నిర్వహించుకోవాలని తెలిపినట్లు తెలిసింది. రెండు రోజులుగా మస్తరు వేయకపోవడంతో ఆమె ఆందోళన చెందుతుంది. చేయని పనులకు మస్తర్వేస్తూ కమిషన్లు కొడుతు న్నప్పటికీ కనీసం మున్సిపల్ ఉన్నతాధి కారులు ఈ అంశంపై చర్యలు చేపట్టక పోవడంపై పలు విమర్శలు వెలువెత్తు తున్నాయి. స్వీపర్ల కష్టం అధికారులు జేబుల్లోకి అప్పనంగా వెళ్ళిపోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సంస్కృతి కొన్నేళ్లుగా కొనసాగుతున్నప్పటికీ అరికట్టే అధికారులు లేకపోవడం దురదృష్టం. కొత్తగా వచ్చే అధికారికి ఇక్కడ పనిచేస్తున్న ఒక ఔట్సోర్సింగ్ సూపర్వైజర్ వివరాలు అందించి వారి వద్ద నుండి వసూలు చేసిన మొత్తంలో అతనికి కూడా వాటా ఉందని విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా కళ్యాణ మండ పాల వద్ద, పట్టణంలో కొన్ని కార్యక్రమాలు జరిగిన చోట చెత్త పోగులను తరలిం చేందుకు వారి వద్ద

నుండి కూడా కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్లు తెలిసింది. కార్యక్రమం నిర్వహించేవారు వీరు అడిగి నంత ఇవ్వకుంటే ఆ చెత్త అక్కడే ఉండ డంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో చుట్టుపక్కల వారు ఆక్షేపించడంతో వారు అడిగిన మొత్తానికి నిర్వాహకులు కూడా ఒప్పుకుంటున్నట్లు తెలిసింది. కార్యాల యంలో పనిచేసే ఉద్యోగి సిఐటియు విభా గంలోనూ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లోను సభ్యురాలు కావడంతో ఎక్కడ జరు గుతున్న విషయాన్ని దానికి వివరించారు. గతంలోనూ ఇదే తరహా పరిస్థితి జరిగితే సిపిఐ నాయకులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించారు. ఇప్పుడు కూడా కమిషనర్ ఈ సమస్యను పరిష్కరించుకుంటే కార్మిక సంఘాలు జోక్యం చేసుకుంటే అని తెలిసింది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ జి రవి ని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు. శరవాణి ద్వారా ప్రయత్నించగా ఫోన్ లైన్ లో కూడా అందుబాటులో లేరు.

ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చేలా.. అధికారుల తీరు

- జీవ నియంత్రణ ప్రయోగశాల(బీసీ ల్యాబ్) ఏర్పాటు

- ప్రయోగాలు చేయని అధికారులు

- ఖరీఫ్ వేళ అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తూ రైతుకు అన్ని విధాల అండగా ఉండేందుకు తన వంతు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖలో శ్రీకాకుళం, విజయనగరం జోన్‌కు సంబంధించి జీవ నియంత్రణ ప్రయోగశాల (బీసీ ల్యాబ్) ఆమదాలవలస లోని మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసింది. ఇందు లో ప్రయోగాలు నిర్వహించి రైతులకు ఖరీఫ్ లో ఉపయోగ పడేందుకు వీలుగా రూ.కోటి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ల్యాబ్ ద్వారా జీవ రసాయన ఎరువులను తయారు చేసి రైతులకు రాయితీపై అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రసాయన ఎరువు లకు అడ్డుకట్ట వేసి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ఈ ల్యాబ్ ల ద్వారా రైతు లకు ఎరువులు అందజేయనుంది. ఇందుకు గాను ఈ ల్యాబ్ లలో ఒక ఏడీ, ఒక ఏఓ, ఇద్దరు ఏఈఓ లను నియమించింది. వీరు ఈ ల్యాబ్ లలో ప్రయోగాలు చేసి జీవ రసాయన ఎరువులను తయారు చేసి ఖరీఫ్‌కు రైతు లకు అందివ్వాల్సి ఉంది. రైతులకు కావాల్సి న సలహాలు, సూచనలు కూడా చేయాల్సి ఉంది.

అయితే ఎంతో మహత్తర ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ బీసీ ల్యాబ్‌లో రైతులు తమ అవసరాల నిమిత్తం ఎప్పుడైనా వెళ్తే కార్యాలయ తలుపులే తెరిచి ఉండడం లేదు. దీంతో నిరాశతో రైతులు వెను దిరుగు తున్నారు. ఈ ల్యాబ్ ద్వారా సేంద్రియ ఎరు వులను తయారు చేసి రాయితీపై రైతులకు ఖరీఫ్‌లో సరఫరా చేయాల్సి ఉంది. ఆ దిశగా కృషి చేయాల్సిన అధికారులు తమకేమీ పట్ట నట్టు వ్యవహరిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారు. ఈ ల్యాబ్ విశాఖపట్నం తరువాత శ్రీకాకుళం జిల్లాలో ఆమదాలవలస లో ఏర్పా టు చేశారు. దీని లక్ష్యాలు గొప్పవైనా అమలు చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగా రిపోతుంది. ల్యాబ్ నిర్మాణం పూర్తయి తరు వాత పరిశోధనలకు సామగ్రికి సుమారు రూ. కోటి మంజూరైనా... దాని లక్ష్యం నెరవేరక పోవడం విమర్శలకు తావిస్తుంది.

టిడిపి ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్...

అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్

విశాలాంధ్ర -ఆమదాలవలస: తెలుగుదేశం ఆధ్వర్యంలో జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ సనపల ఢిల్లేశ్వరరావు నూకరాజు అన్నారు. మాజీ సర్పంచ్ న్యాయవాది కోరుకొండ వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం జీకే వలస కర్నేనిపేట గ్రామాల్లో ఎన్నికల శంఖారావాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లడంతో పాటుగా ఉపాధి హామీ పనులు చేసే వారి వద్దకు వెళ్లి తెలుగుదేశం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి అధికారం పొందిన జగన్మోహన్ రెడ్డి ప్రజలను నట్టేట ముంచారని ప్రజలపై పన్నుల భారం వేసారని తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న వనరులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు ఆ పార్టీ నాయకులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కోల్పోయారని పరిశ్ర మలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు. గంజాయి రాష్ట్రంగా మార్చేశారని నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెల గాటం ఆడారని రాష్ట్రం అభివృద్ధిలో 50 సంవ త్సరాల వెనుకబడి పోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. మే 13 జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓటుతో పాటు ఎంపీ ఓటును సైకిల్ గుర్తుపై వేసి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు కూన రవికుమార్, కింజరాపు రామ్మోహన్ నాయుడు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో నాయకులు అన్నెపు భాస్కరరావు వండాన ఉదయ్‌కుమార్ సేపన సత్తిరాజు ఎండ అప్పలనాయుడు గురుగుబెల్లి మోహ నరావు పొట్నూరు కొండలరావు మామిడి చిన్నారావు నే తింటి జ్యోతి పలురు టిడిపి సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైకాపాకు దువ్వాడ రాజీనామా

పలాసలో వైకాపాకు నష్టం ..?

విశాలాంధ్ర-పలాస: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సోదరుడు వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షులు, సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, ఆయన సతీమణి రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరక్టర్ దువ్వాడ జయశ్రీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఆయన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో వివరించారు. కాంగ్రెస్ కు జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేసిన వెంటనే తాను మెదటిసారిగా జిల్లా నుంచి ఆయనకు మద్దతు పలికానని గుర్తు చేసారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకూ మంత్రి డా.అప్పలరాజును పరిచయం చేసిన వ్యక్తిని తానని, తనకు మూడేళ్లుగా తొక్కే ప్రయత్నం చేసారని, తనకు పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తు ఒక్క కార్యక్రమానికి కూడా ఆహ్వానించలేదని స్పష్టం చేసారు. జిల్లా నాయకులు తనకు పూర్తి మద్దతు పలికారని, తన ఆవేదన అర్థం చేసుకున్నారని తెలిపారు. తన భార్య జయశ్రీకి 2020 సంవత్సరంలో కళింగ కార్పోరేషన్ డైరక్టర్ పదవి అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ఇప్పించారని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఒక్క సమావేశానికి కూడా ఆహ్వానించక పోవడంతో చాలా బాధపడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన భార్యకు జరిగిన అన్యాయం మరెవరికి జరగలేదని, దీనికి నిరసనగా తన భార్యతో పాటు తాను కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా పత్రాలు విడుదల చేసారు. సీనియర్ నాయకుడు, ఓటమి లేకుండా వరుసగా కౌన్సిలరుగా గెలుపొందుతూ వస్తున్న శ్రీకాంత్ గత మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవి ఆశించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని నిరాకరించడంతో పాటు అప్పటి నుంచి వైకాపా నాయకులు ఆయనను దూరం పెట్టారు. తన సోదరుడు శ్రీనివాస్ ఎమ్మెల్సీగా కొనసాగుతుండడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంలో పడింది. గత సార్వత్రిక ఎన్నికల్లో మున్సిపాలిటిలో శ్రీకాంత్ మంత్రి డా. అప్పలరాజు విజయానికి ఎంతో కృషి చేసారు. ఆయనకు వ్యక్తిగతంగా ఓటు బ్యాంకు ఉండడంతో వైకాపాకు పెద్ద దెబ్బతగిలిందనే చెప్పవచ్చు.

విశాఖ పరిపాలన రాజధాని ఎందుకు వద్దో..బాబు చెప్పాలి..!

రాష్ట్ర మంత్రి డాక్టర్ సిధిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: విశాఖ పరిపాలన రాజధాని ఏర్పాటుకు చంద్రబాబు ఎందుకు వద్దు అంటున్నారో పలాస పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తేల్చిచెప్పాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీధిరి అప్పలరాజు అన్నారు.సోమవారం ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ రాజదాని కోసం గతంలో అసెంబ్లీ లో తీర్మాణం చేసినప్పటికీ అప్పటి నాయకులు తుంగలో తొక్కేశారన్నారు. చంద్రబాబు హయంలో అమరావతి రాజధాని అని 55 వేల ఎకరాలలో పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించారని, చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల చేతుల్లో రాజధాని బంధీగా ఉండాలా దానికి మనం అంగీకరించాలా అని ప్రశ్నించారు. ఆ ప్రాంతం లో చిన్నపాటి స్థలం కొనాలన్నా ఆయన సామాజికవర్గం వారి వద్ద కొనుగోలు చేయాల్సిన పరిస్థితికి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో ఎన్నో వనరులు, అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు ఉన్నాయని, విశాఖ రాజధాని అయితే ఎన్నో పరిశ్రమలు వచ్చి ఉపాది, అవకాశాలు కలగడంతో పాటు భూములు ధరలు పెరిగి పేదలు ధనికులుగా మారవచ్చని ముఖ్యమంత్రి జగన్ విశాఖ రాజధాని చేస్తామంటే ఎందుకు అంగీకరించడం లేదని చంద్రబాబు చెప్పాలన్నారు. 2018లో చంద్రబాబు ఎపి పెర్ఫార్మన్స్ అప్రైజర్ ఇండెక్స్ పుస్తకం విడుదల చేశారని, ఆ పుస్తకంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు వెనుక బడి ఉన్నాయని ఆయనే చెప్పి నప్పుడు ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రను ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రాలో కూడు, గూడు కోసం ఉద్యమాలు జరిగాయని, పేదవాడికి సమ న్యాయం చేయాలని జగన్ విశాఖ రాజదాని చేస్తామంటే చంద్రబాబు, పెత్తందారు దానిని వ్యతిరేకిస్తున్నారని, దీనిపై ఉత్తరాంధ్రాకు చెందిన మేధావులు. విద్యావంతులు అందరూ ఆలోచన చేయాలన్నారు. జగన్ మళ్లి అధికారంలోనికి వస్తే విశాఖ రాజధానిగా మారి ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే ఎన్నో పరిశ్రమలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయని అన్నారు. పోర్టులు,హార్బర్లు నిర్మాణం జరుగుతున్నాయని, 14 ఏళ్ల సిఎంగా చంద్రబాబు ఒక్క పోర్టు, హార్బర్ శంకుస్థాపన చేశారని ప్రశ్నించారు. జగన్ బస్సుయాత్రకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేక చంద్రబాబు గుండాలు జగన్ పై రాళ్ళ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హుందాగా రాజకీయాలు చేయడం చంద్రబాబు నేర్చుకోవాలన్నారు. చంద్రబాబు పలాసలో ఉంటారు కదా మేము చేసిన అభివృద్ధి, కిడ్నీ ఆసుపత్రి, శుద్ధజలాల ప్రోజెక్టు పరిశీలన చేసుకోవచ్చున్నారు. అందరం కలిసి జగన్ ను మరో మారు సిఎంను చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు.

71 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 71 మంది గ్రామ వాలంటీర్లు వారి ఉద్యోగాలకు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను గ్రామ వాలంటీర్లు ఎంపీడీవోకి అందజేశారు. ఎంతో బాధ్యతగా చిత్తశుద్ధితో ప్రజాసేవ చేస్తున్న తమకు కొందరు నాయకులు రాజకీయాన్ని అంటగడుతున్నారని గ్రామ వాలంటీర్ల ఆందోళన చెందారు. రెండు రాజకీయ పార్టీల నాయకులు తమపై చేస్తున్న తప్పుడు ప్రచారం బాధిస్తుందన్నారు.

సరిహద్దులో అప్రమత్తంగా ఉండాలి

విజిలెన్స్, ఎస్ఈబి ఉన్నతాధికారులు సరిహద్దు చెక్ పోస్టులు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -మెళియాపుట్టి: ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్ట్ ల వద్దనున్న సిబ్బంది అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని మంగళగిరి ప్రధాన కార్యాలయం విజిలెన్స్ అదనపు కమీషనర్ హనుమంతరావు చెక్ పోస్టు సిబ్బందికి సూచించారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న నిఘా పై సరిహద్దులో గల చెక్ పోస్టులను ఆయన, విశాఖపట్నం ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తిలు కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం నాడు మండలంలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతమైనా వసుంధర చెక్ పోస్టును వారు ఆకాస్మీకంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఎన్నికల సమీపిస్తున్న దృశ్య జరగనున్న నేపథ్యంలో చెక్ పోస్టుల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈబీ సిబ్బందికి ఆదేశించారు. అంతేకాకుండా నిఘా పెంచి మద్యం, నగదు సరిహద్దులు దాటి పోకుండా ప్రతి వాహనాన్ని తనిఖీలు ముమ్మరంగా నిర్వహించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సుదర్శనలో వారితో పాటు పలాస ఐఏ భేగం, టెక్కలి ఎస్ఈబీ సీఐ రాజశేఖరనాయుడు, సిబ్బంది తదితరులున్నారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం

యువకునికి కత్తిపోట్లు

విశాలాంధ్ర-పొందూరు: మద్యం మత్తులో యువకుల మధ్య వివాదం గొడవకు దాడితీసి ఒక యువకునికి కత్తిపోట్ల వరకు వెళ్ళింది. మండలకేంద్రం పొందూరులో జరిగిన ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో జరిగిన ఈ సంఘటనపై స్థానిక ఎస్సై వై. రవి కుమార్ అందించి న వివరాలుమేరకు మద్యంకు సంభందించిన డబ్బుల కోసం పొం దూరు మేజరుపంచాయతీ ఎరుకల కాలనీకి చెందిన గేదెల రాము అనే యువకుడుని పొందూరు పట్టణానికి చెందిన సిరిపురపు ఈశ్వరరావు, వాసు, చక్రి అనే యువకులు క్షతి తో దాడిచేసి కత్తితో పొడిచారు. దీంతో తీవ్రంగా గాయపడిన రామును కుటుంబసభ్యులు శ్రీకాకుళం రిమ్స్ లో 108 వాహనంలో తరలించారు. రాముకు పొట్టపై రెండు చోట్ల తీవ్రం గా గాయమైంది. గేదెల రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ముగ్గురి యువ క్షులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేస్తారు. గాయపడిన రాము కోలుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్లెమ్మ లో కొనసాగుతున్న వైసిపి ఎన్నికల ప్రచారం...కనిపించని కొత్తూరు కీలక నేతలు

విశాలాంధ్ర-కొత్తూరు: మండలం కర్లెమ్మ పంచాయితీ నేతేజి నగర్ కాలనీ లో వైసిపి అభ్యర్థి ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి విజయానికి ఆమె కుమార్డ్ రెడ్డి ఓం శ్రీకృష్ణ ప్రచారం నిర్వహించారు. అయితే ఈ ప్రచారానికి కొత్తూరు కు చెందిన కీలక నేతలు.దూరంగా ఉన్నారు.వీరిని ప్రచారానికి రప్పించడానికి ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి ఆ కీలక నేతల ఇంటికి ళ్ళి చర్చలు జరిపారు ఫలించినట్లె కనిపించింది. ..కానీ ఆతరువాత కొత్తూరు, పక్కనున్న కర్లెమ్మ (ఈ రెండు జంట గ్రామాలు) గ్రామాల్లో రెడ్డి శాంతి తనయుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ నాలుగైదు రోజులుగా తల్లి శాంతి విజయానికి జరుపుతున్న ప్రచారానికి ఈ నాయకులు దూరంగా ఉన్నారు ఓట్లు పరంగా ఈ రెండు గ్రామా ల్లో పదివేలు వరకు ఓట్లున్నాయి. పార్టీ అభ్యర్థి ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి స్వయంగా ఈ రెండు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం చేస్తే కొంత ఫలితం ఉండో చ్చు అని పలువురు భావిస్తున్నారు.

10వ వార్డులో కూటమి ప్రచారం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో తెలుగుదేశం-బి.జె.పి-జనసేన శ్రేణులు తమ అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల అభ్యర్థుల కోసం ప్రచారాన్ని విస్తృతంగా చేపడుతున్నారు. సోమవారం 10వ వార్డు ఇన్‌ఛార్జి పట్టణ పార్టీ కార్యదర్శి నందిక జానకిరావు ఆధ్వర్యంలో ఆ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా చేపట్టారు. మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటీ వెళ్ళి సూపర్ సిక్స్ పథకాల కోసం వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, పట్టణ అధ్యక్షులు కాళ్ళ ధర్మారావు, బి.జె.పి, జనసేన పార్టీల నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు బుద్దాల నిర్మల, దాసరి రాజు, టి.డి.పి చెందిన కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ళ దిలీప్, గేదెల శేఖర్, నారాయణ బెహరా, పత్రి తవిటయ్య, పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ పాత్రో, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, బుగత జగన్, గాలి పాపారావు, కాతిల క్రిష్ణ, కొరాయి ధర్మ, గిలాయి క్రిష్ణ, బి.జె.పికి చెందిన ఆశి సత్యం, విశ్వనాధం, బాబూరావు, జనసేన రాష్ట్ర కార్యదర్శి తిప్పన దుర్యోధన, రోకళ్ళ భాస్కర్, నీలవేణి, హరి తదితరులు పాల్గొన్నారు.